"మధురమైన పిల్లలూ - తండ్రి శ్రీమతమేమిటంటే - ఈ పాత ప్రపంచము నుండి మీ ముఖాన్ని తిప్పుకోండి, జీవన్ముక్తి కోసం మీరు దైవీ మ్యానర్స్‌ను ధారణ చేయండి"

ప్రశ్న:- ఏ మ్యానర్స్‌ను తండ్రి తప్ప ఇంకెవ్వరూ నేర్పించలేరు?

జవాబు:- పవిత్రముగా అవ్వడము మరియు ఇతరులను పవిత్రముగా తయారుచేయడము- ఇవి అన్నింటికన్నా గొప్ప దైవీ మ్యానర్స్. మీరు ఇంటిలో, గృహస్థములో ఉంటూ పవిత్రముగా ఉండండి, ఈ శిక్షణను ఒక్క తండ్రి మాత్రమే ఇస్తారు, ఇతరులెవ్వరూ ఇవ్వలేరు. పిల్లలైన మీది అనంతమైన సన్యాసము. మీరు బుద్ధి ద్వారా ఈ పాత ప్రపంచాన్నే మర్చిపోతారు. పవిత్రత యొక్క ధారణతో మిగిలిన మ్యానర్స్ అన్నీ స్వతహాగా వస్తాయని మీకు తెలుసు.

పాట:- నేడు మానవులైన మనము అంధకారములో ఉన్నాము...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. లక్ష్యము-ఉద్దేశ్యమును సదా ఎదురుగా ఉంచుకుని దైవీ గుణాలను ధారణ చేయాలి. సతోప్రధాన ప్రపంచములోకి వెళ్ళేందుకు పవిత్రత యొక్క మ్యానర్స్ ను అలవరచుకోవాలి. బుద్ధి ద్వారా అనంతమైన సన్యాసము చేయాలి.
2. అత్యంత ప్రియమైన తండ్రిని మరియు తమ సుఖధామాన్ని స్మృతి చేయాలి. ఈ దుఃఖధామము నుండి బుద్ధియోగాన్ని తొలగించాలి.

వరదానము:- సర్వుల గుణాలను చూసే మరియు సంతుష్టపరిచే ఉత్సుకత ద్వారా సదా ఏకరస ఉత్సాహములో ఉండే గుణమూర్త భవ

సదా ఏకరసమైన ఉల్లాస-ఉత్సాహాలలో ఉండేందుకు ఎవరు మీ సంబంధములోకి వచ్చినా వారిని సంతుష్టపరిచే ఉత్సుకత ఉండాలి. మీరు ఎవరిని చూసినా వారి నుండి అన్నివేళలా గుణాలనే గ్రహిస్తూ ఉండండి. సర్వుల గుణాల బలము లభించడము ద్వారా ఉత్సాహము సదాకాలికంగా ఉంటుంది. ఎప్పుడైతే ఇతరుల భిన్న-భిన్న స్వరూపాలను, భిన్న-భిన్న విషయాలను చూస్తారో, వింటారో, అప్పుడు ఉత్సాహము తగ్గుతుంది, కానీ గుణాలను చూసే ఉత్సుకత ఉన్నట్లయితే ఏకరసమైన ఉత్సాహము ఉంటుంది మరియు సర్వుల గుణాలను చూడడము ద్వారా స్వయమూ గుణమూర్తులుగా అయిపోతారు.

స్లోగన్:- అనంతమైన వైరాగ్య వృత్తి రూపీ పునాది దృఢముగా ఉన్నట్లయితే క్షణములో అశరీరులుగా అవ్వడము సహజము.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితముగా ఉండేందుకు తమ నేచర్‌ను సరళముగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

మీ ముఖాన్ని సదా హర్షితముగా ఉంచుకోవడము - ఇది సంగమయుగము యొక్క అన్నింటికన్నా పెద్ద కానుక. ముఖముపై ఎప్పుడూ కూడా వ్యాకులతకు చెందిన రేఖలు ఉండకూడదు. ఏ విధముగా నిండు చంద్రుడు ఎంతో సుందరముగా అనిపిస్తాడో, అలా మీ ముఖము సదా హర్షితముగా ఉండాలి. మీ ముఖము ఎలా మెరుస్తూ ఉండాలంటే ఇతరులు కూడా మీ ముఖములో తమ రూపాన్ని చూసుకోగలగాలి, దీని కోసం మీ స్వభావాన్ని సరళముగా తయారుచేసుకోండి, సహనశీలురుగా అవ్వండి.

"మధురమైన పిల్లలూ - మీరు ఆత్మిక పండాలు (మార్గదర్శకులు), మీరు గృహస్థ వ్యవహారాన్ని సంభాళిస్తూ, కమలపుష్ప సమానముగా అయి స్మృతియాత్రను చేయాలి మరియు చేయించాలి"

ప్రశ్న:- తండ్రి పిల్లలకు ఏ అలంకరణను చేస్తారు? ఏ అలంకరణను నిరాకరిస్తారు?

జవాబు:- బాబా అంటారు - మధురమైన పిల్లలూ, నేను మీకు ఆత్మిక అలంకరణ చేయడానికి వచ్చాను, మీరు ఎప్పుడూ కూడా దైహిక అలంకరణను చేసుకోవద్దు. మీరు బికారులు, మీకు ఫ్యాషన్ పట్ల అభిరుచి ఉండకూడదు. ప్రపంచము చాలా పాడైపోయి ఉంది, అందుకే కొద్దిగా కూడా శరీరము యొక్క ఫ్యాషన్ చేసుకోకండి.

పాట:- ఆఖరికి ఆ రోజు నేటికి వచ్చింది...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సత్యాతి-సత్యమైన ఆత్మిక పండాలుగా అయ్యి అందరికీ ఇంటి మార్గాన్ని తెలియజేయాలి. శరీర నిర్వహణార్థము వ్యాపారము చేసుకుంటూ స్మృతియాత్రలో ఉండాలి. కార్య వ్యవహారాలతో విసిగిపోకూడదు.
2. జ్ఞాన అలంకరణ చేసుకుని స్వయాన్ని స్వర్గము యొక్క దేవతగా తయారుచేసుకోవాలి. ఈ తమోప్రధాన ప్రపంచములో దైహిక అలంకరణ చేసుకోకూడదు. కలియుగీ ఫ్యాషన్లను వదిలేయాలి.

వరదానము:- బాలక మరియు యజమానత్వపు బ్యాలెన్స్ ద్వారా యుక్తియుక్తముగా నడుచుకునే సఫలతామూర్త భవ

ఎంత వీలైతే అంత సేవా సంబంధములో బాలక స్థితి మరియు తమ పురుషార్థపు స్థితిలో యజమాన స్థితి ఉండాలి. సంపర్కము మరియు సేవలో బాలక స్థితి మరియు స్మృతియాత్ర మరియు మంథనము చేయడములో యజమాన స్థితి ఉండాలి. సహచరులు మరియు సంగఠనలో బాలక స్థితి మరియు వ్యక్తిగతముగా యజమానత్వపు స్థితి ఉండాలి. ఈ బ్యాలెన్స్ ద్వారా నడుచుకోవడమే యుక్తియుక్తముగా నడుచుకోవడము. దీని ద్వారా సహజముగానే ప్రతి కార్యములో సఫలత ప్రాప్తిస్తుంది, స్థితి ఏకరసముగా ఉంటుంది మరియు సహజముగానే సర్వుల స్నేహీలుగా అయిపోతారు.

స్లోగన్:- ఆలోచించడము మరియు చేయడము సమానముగా ఉండాలి, అప్పుడే విల్ పవర్ గల శక్తిశాలీ ఆత్మ అని పిలవబడతారు.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితముగా ఉండేందుకు తమ నేచర్‌ను సరళముగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

హర్షితముగా ఉండే గుణము పురుషార్థములో చాలా సహాయకారిగా అవ్వగలదు. కానీ మీ ముఖము ఎలా అయితే హర్షితముగా ఉంటుందో, అలాగే ఆత్మ కూడా సదా హర్షితముగా ఉండాలి. ఈ సహజ గుణాన్ని ఆత్మలోకి తీసుకురావాలి. సదా హర్షితముగా ఉంటే మాయకు చెందిన ఎటువంటి ఆకర్షణ కూడా ఆకర్షితము చెయ్యలేదు, ఇది బాబా ఇచ్చే గ్యారంటీ. కానీ సదా హర్షితముగా ఉండేందుకు మీ ఆత్మిక గౌరవములో ఉండాలి మరియు సహనశీలురై సాక్షీదృష్టాగా అయ్యి మాయ ఆటను చూడాలి.

"మధురమైన పిల్లలూ - తండ్రి ఆశీర్వాదాలను తీసుకోవాలంటే సర్వీసబుల్‌గా, సుపుత్రులైన పిల్లలుగా అయి అందరికీ సుఖాన్ని ఇవ్వండి, ఎవరికీ కూడా దుఃఖాన్ని ఇవ్వకండి"

ప్రశ్న:- ధర్మరాజు శిక్షల నుండి విముక్తులయ్యేందుకు ఏ ఈశ్వరీయ నియమాల పట్ల అటెన్షన్ పెట్టాలి?

జవాబు:- ఎప్పుడూ కూడా ఈశ్వరుని ఎదురుగా ప్రతిజ్ఞ చేసి దానిని ఉల్లంఘించకూడదు. ఎవరికీ దుఃఖము ఇవ్వకూడదు, క్రోధము చేయకూడదు, విసిగించకూడదు అనగా ఈశ్వరుని పేరును అప్రతిష్ఠపాలు చేసే నడవడిక నడుచుకోకూడదు. అలా చేస్తే వారు చాలా శిక్షలను అనుభవించవలసి ఉంటుంది. అందుకే, అటువంటి కర్మలేవీ చేయకూడదు. మాయ తుఫానులు ఎన్ని వచ్చినా కానీ, అనారోగ్యము తిరగబడినా కానీ, రైట్-రాంగ్ యొక్క బుద్ధితో నిర్ణయించి, రాంగ్ కర్మల నుండి సదా సురక్షితముగా ఉండండి.

పాట:- నా మనసు అనే ద్వారము వద్దకు ఎవరు వచ్చారు...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఈశ్వరుని పిల్లలుగా అయి కొద్దిగా కూడా వారి ఆజ్ఞలను ఉల్లంఘించకూడదు. ఈ కర్మేంద్రియాలతో ఎటువంటి చెడు కర్మలు చేయకూడదు. తప్పుడు మాటలు మాట్లాడకూడదు. సుపుత్రులుగా అయి తండ్రి ఆశీర్వాదాలను తీసుకోవాలి.
2. ట్రస్టీగా అయి తమ గృహస్థ వ్యవహారాన్ని సంభాళించాలి. జ్ఞాన మార్గములో ఏ నియమాలైతే ఉన్నాయో, వాటిని పూర్తిగా అనుసరించాలి. రైట్ మరియు రాంగ్ లను అర్థం చేసుకుని మాయతో జాగ్రత్తగా ఉండాలి.

వరదానము:- తపిస్తూ ఉన్న బికారీ, దాహార్తితో ఉన్న ఆత్మల దాహాన్ని తీర్చే సర్వ ఖజానాలతో సంపన్న భవ

ఏ విధముగా అలలలో కొట్టుకుపోయే లేక మునిగిపోయే ఆత్మ ఒక గడ్డిపోచ అయినా ఆధారముగా దొరుకుతుందేమోనని వెదుకుతుందో, అలాగే దుఃఖపు అల ఒక్కటి రానివ్వండి, అప్పుడు చూడండి, అనేకమంది సుఖ-శాంతుల కొరకు బికారులుగా ఉన్న ఆత్మలు తపిస్తూ మీ ముందుకు వస్తారు. ఇటువంటి దాహార్తితో ఉన్న ఆత్మల దాహాన్ని తీర్చేందుకు స్వయాన్ని అతీంద్రియ సుఖముతో మరియు సర్వశక్తులతో, సర్వ ఖజానాలతో సంపన్నముగా చేసుకోండి. సర్వ ఖజానాలు ఎంతగా జమ అవ్వాలంటే, వాటి ద్వారా మీ స్థితి కూడా నిలిచి ఉండాలి మరియు ఇతర ఆత్మలను కూడా సంపన్నము చేయగలగాలి.

స్లోగన్:- కళ్యాణ భావనను ఉంచుకుని శిక్షణను ఇచ్చినట్లయితే ఆ శిక్షణలు హృదయానికి హత్తుకుంటాయి.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితముగా ఉండేందుకు తమ నేచర్‌ను సరళముగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

సదా హర్షితముగా ఉండటము అనేది జ్ఞానానికి చెందిన గుణము, ఇందులో కేవలం ఆత్మికతను చేర్చాలి. హర్షితముగా ఉండే సంస్కారము కూడా ఒక వరదానము, ఇది అవసరమైన సమయములో చాలా సహయోగము ఇస్తుంది. ఎవరైతే స్వయం సదా హర్షితముగా ఉంటారో వారు ఎటువంటి మనసు కలవారినైనా హర్షితముగా చేస్తారు. ఈజీ నేచర్ కలవారు తమ సంతోషకరమైన హర్షిత ముఖముతో గంభీరమైన వాయుమండలాన్ని కూడా తేలికగా చేసేస్తారు.

"మధురమైన పిల్లలూ - మీరు పారలౌకిక తండ్రిని యథార్థ రీతిగా తెలుసుకున్నారు, అందుకే మిమ్మల్ని మాత్రమే సత్యమైన ప్రీతి బుద్ధి కలవారని లేక ఆస్తికులని అంటారు"

ప్రశ్న:- తండ్రి భక్తుల రక్షకుడని వారి ఏ కర్తవ్యముతో ఋజువవుతుంది?

జవాబు:- భక్తులందరినీ రావణుడి జైలు నుండి విడిపించడము, నిరుపేదల నుండి సంపన్నులుగా తయారుచేయడము, ఈ కర్తవ్యము ఒక్క తండ్రిది మాత్రమే. పాత భక్తులు ఎవరైతే ఉన్నారో, వారిని బ్రాహ్మణులుగా చేసి దేవతలుగా తయారుచేయడము - ఇదే వారు ఇచ్చే రక్షణ. తన భక్తులందరికీ ముక్తి-జీవన్ముక్తులను ఇవ్వడానికి భక్తుల రక్షకుడు వచ్చారు.

పాట:- భోళానాథుని కన్నా అతీతమైనవారు లేరు...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. శ్రీమతముపై నడుస్తూ శ్రేష్ఠాతి శ్రేష్ఠమైన దేవతలుగా అవ్వాలి. మొత్తము విశ్వమంతటికీ సత్యాతి-సత్యమైన ఆత్మిక సేవను చేయాలి. ఆది సనాతన దేవీ-దేవతా ధర్మ స్థాపనలో తండ్రికి పూర్తి సహాయకులుగా అవ్వాలి.
2. ఆత్మను సత్యమైన బంగారముగా తయారుచేసుకునేందుకు ఒక్క తండ్రిని తప్ప ఇంకే దేహధారినీ గుర్తు చేయకూడదు. పారలౌకిక తండ్రి పట్ల సత్యాతి-సత్యమైన ప్రీతిని పెట్టుకోవాలి.

వరదానము:- ఆత్మిక ఉన్నతి యొక్క సాధనము ద్వారా సర్వ పరిస్థితులపై విజయాన్ని ప్రాప్తి చేసుకునే అకాలమూర్త భవ

ఏ విధముగా శరీర నిర్వహణ కొరకు అనేక సాధనాలను ఉపయోగిస్తారో అలా ఆత్మిక ఉన్నతి కొరకు కూడా సాధనాలను ఉపయోగించండి. దీని కొరకు సదా అకాలమూర్త స్థితిలో స్థితులయ్యే అభ్యాసము చేయండి. ఎవరైతే స్వయాన్ని అకాలమూర్త ఆత్మగా భావిస్తూ నడుచుకుంటారో వారు అకాల మృత్యువు నుండి, కరువుల నుండి, సర్వ సమస్యల నుండి సురక్షితులుగా ఉంటారు. మానసిక చింతలను, మానసిక పరిస్థితులను దూరం చేసేందుకు కేవలం మీ పాత శరీర భానాన్ని తొలగిస్తూ వెళ్ళండి.

స్లోగన్:- ఏ విషయములోనైనా పదే-పదే ఫీల్ అయితే, వారు ఫైనల్‌లో ఫెయిల్ అయిపోతారు.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితముగా ఉండేందుకు తమ నేచర్‌ను సరళముగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

సదా హర్షితముగా ఉండేవారి స్మృతిచిహ్నాన్ని విష్ణు రూపములో చూపించారు. విష్ణుమూర్తి క్షీరసాగరములో ప్రశాంతముగా పడుకుని జ్ఞాన స్మరణ చేస్తూ హర్షిస్తూ ఉన్నారు. కనుక హర్షితముగా ఉండేందుకు సాధనము - జ్ఞాన స్మరణ. ఎవరు ఎంతగా జ్ఞానాన్ని స్మరణ చేస్తూ ఉంటారో, వారు అంతగానే హర్షితముగా ఉంటారు. ఏ పరిస్థితి కూడా వారి ధైర్యాన్ని, ఉల్లాస-ఉత్సాహాలను తక్కువ చెయ్యలేదు. వారు సహనశీలతా శక్తితో ప్రతి పరిస్థితిని సహజముగా దాటివేస్తారు.

"మధురమైన పిల్లలూ - ఎప్పుడైతే ఈ పాత ప్రపంచము పట్ల అనంతమైన వైరాగ్యము ఉంటుందో, అప్పుడే తండ్రితో పాటు కలిసి వెళ్ళగలరు"

ప్రశ్న:- భగవంతుడు సమర్థుడు అయినప్పటికీ కూడా వారి ద్వారా రచించబడిన యజ్ఞములో విఘ్నాలు ఎందుకు కలుగుతాయి?

జవాబు:- ఎందుకంటే రావణుడు భగవంతుని కన్నా చురుకైనవాడు. అతని రాజ్యాన్ని లాక్కున్నప్పుడు, తప్పకుండా అతను విఘ్నాలను కలిగిస్తాడు. ప్రారంభము నుండి మొదలుకుని, డ్రామానుసారముగా, ఈ యజ్ఞములో విఘ్నాలు కలుగుతూనే వచ్చాయి, అవి కలగాల్సిందే. మనము పతిత ప్రపంచము నుండి పావన ప్రపంచములోకి ట్రాన్స్ఫర్ అవుతున్నాము కావున తప్పకుండా పతిత మనుష్యులు విఘ్నాలను కలిగిస్తారు.

పాట:- ఓ దూరపు బాటసారీ...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. జ్ఞాన-యోగాలలో దృఢముగా అవ్వాలి. ఒకవేళ ఏ బంధనము లేకపోతే, తెలిసి-తెలిసి బంధనాలలో చిక్కుకోకూడదు. బాల బ్రహ్మచారులుగా ఉండాలి.
2. ఇప్పుడు మనది ఎక్కే కళ, బాబా మన దుఃఖాలన్నింటినీ దూరం చేయడానికి, శాపాన్ని తొలగించి వారసత్వాన్ని ఇవ్వడానికి వచ్చారు. తండ్రిని మరియు వారసత్వాన్ని స్మృతి చేస్తూ అపారమైన సంతోషములో ఉండాలి. నా బుద్ధియోగము ఎక్కడా భ్రమించడము లేదు కదా అని చెక్ చేసుకోవాలి.

వరదానము:- ఇముడ్చుకునే మరియు ఎదుర్కొనే శక్తి ద్వారా సేవలో సఫలతను ప్రాప్తి చేసుకునే ఆత్మిక సేవాధారీ భవ

ఆత్మిక సేవాధారులకు సేవ తప్ప మరేదీ తోచదు. వారు మనసా-వాచా-కర్మణా ఒక్క క్షణము కూడా సేవ నుండి రెస్ట్ తీసుకోరు, అందుకే వారు బెస్ట్‌గా అయిపోతారు. వారు సేవలలో సఫలతను ప్రాప్తి చేసుకునేందుకు సదా ఇదే గుర్తుంచుకుంటారు - ఇముడ్చుకోవడము మరియు ఎదుర్కోవడము, ఇదే మా లక్ష్యము అని. వారు తమ పాత సంస్కారాలను ఇముడ్చుకుంటారు మరియు మాయను ఎదుర్కుంటారు, దైవీ పరివారాన్ని కాదు. ఇటువంటి పిల్లలెవరైతే జ్ఞాన స్వరూపులుగా ఉండటముతోపాటుగా శక్తి స్వరూపులుగా కూడా ఉంటారో, వారినే ఆత్మిక సేవాధారులు అని అంటారు.

స్లోగన్:- చిన్న విషయాన్ని పెద్దదిగా చేయకండి, వాతావరణాన్ని శక్తిశాలిగా తయారుచేయండి.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితముగా ఉండేందుకు తమ నేచర్‌ను సరళముగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

ప్రపంచములోని మనుష్యులు జీవించి ఉన్నా కానీ నిరాశ అనే చితిపై కూర్చుని ఉన్నారు. అటువంటి ఆత్మలను మరజీవాగా తయారుచేయండి, కొత్త జీవితాన్ని దానమివ్వండి. మీ భాగ్యశాలీ, హర్షిత ముఖము ద్వారా వారికి మానవ జీవితములో జీవించడాన్ని నేర్పించండి, మిమ్మల్ని చూసి వారిలో ధైర్యము, ఉల్లాస-ఉత్సాహాలు రావాలి. దీని కోసం మీ స్వభావాన్ని సరళముగా తయారుచేసుకోండి మరియు సదా కమలపుష్ప సమానమైన స్థితి అనే ఆసనముపై కూర్చుని డబల్ లైట్ స్థితిలో స్థితులవ్వండి.

"మధురమైన పిల్లలూ - అమృతవేళ సమయము చాలా-చాలా మంచిది, అందుకే ఉదయాన్నే లేచి ఏకాంతములో కూర్చుని బాబాతో మధురాతి-మధురమైన మాటలు మాట్లాడండి"

ప్రశ్న:- ఏ జ్ఞానము నిరంతర యోగులుగా అవ్వడములో చాలా సహాయము చేస్తుంది?

జవాబు:- డ్రామా జ్ఞానము. ఏదైతే గడిచిపోయిందో, అది డ్రామాలో నిశ్చితము. కొద్దిగా కూడా స్థితి అలజడిలోకి రాకూడదు. ఎలాంటి పరిస్థితి అయినా, భూకంపము వచ్చినా కానీ, వ్యాపారములో నష్టము కలిగినా కానీ, కొద్దిగా కూడా సంశయము ఉత్పన్నమవ్వకూడదు. ఇటువంటి వారిని మహావీరులని అంటారు. ఒకవేళ డ్రామాకు సంబంధించిన యథార్థ జ్ఞానము లేకపోతే కన్నీరు కారుస్తూ ఉంటారు. నిరంతర యోగులుగా అయ్యేందుకు డ్రామా జ్ఞానము చాలా సహాయము చేస్తుంది.

పాట:- ఓం నమ: శివాయ...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. శ్రీమతము అనుసారముగా స్వయాన్ని చూసుకోవాలి - ఈ వినాశన సమయములో నాకు ఒక్క తండ్రి పట్ల సత్యమైన ప్రీతి ఉందా? ఇతర సాంగత్యాలన్నింటినీ వదిలి ఒక్కరితోనే సాంగత్యాన్ని జోడించానా? ఎప్పుడైనా ఏదైనా వికర్మ చేసి అసురునిగా అవ్వడము లేదు కదా? ఇటువంటి చెకింగ్ చేసుకుని స్వయాన్ని పరివర్తన చేసుకోవాలి.
2. ఈ శరీరముపై ఎలాంటి నమ్మకము లేదు, అందుకే తమదంతా సఫలం చేసుకోవాలి. తమ స్థితిని ఏకరసముగా, అచలముగా తయారుచేసుకునేందుకు డ్రామా రహస్యాన్ని బుద్ధిలో పెట్టుకుని నడుచుకోవాలి.

వరదానము:- పదే-పదే ఓటమిని చవి చూసేందుకు బదులుగా బలిహారమయ్యే మాస్టర్ సర్వశక్తివాన్ విజయీ భవ

స్వయాన్ని సదా విజయీ రత్నముగా భావిస్తూ ప్రతి సంకల్పాన్ని మరియు కర్మను చేసినట్లయితే ఎప్పుడూ కూడా ఓటమి పాలవ్వరు. మాస్టర్ సర్వశక్తివంతులు ఎప్పుడూ ఓడిపోలేరు. ఒకవేళ పదే-పదే ఓటమి పాలవుతున్నట్లయితే ధర్మరాజు శిక్షలను అనుభవించవలసి ఉంటుంది మరియు ఓడిపోయేవారు భవిష్యత్తులో పూలహారాలను తయారుచేయవలసి ఉంటుంది, ద్వాపరము నుండి అనేక మూర్తులకు హారాలను వేయవలసి ఉంటుంది. అందుకే ఓడిపోయేందుకు బదులుగా బలిహారమవ్వండి. మీ సంపూర్ణ స్వరూపాన్ని ధారణ చేసే ప్రతిజ్ఞ చేసినట్లయితే విజయులుగా అయిపోతారు.

స్లోగన్:- 'ఎప్పుడు' అన్న పదము బలహీనతను నిరూపిస్తుంది, అందుకే 'ఎప్పుడో చేస్తాము' అని అనకండి, 'ఇప్పుడే' చేయాలి.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితముగా ఉండేందుకు తమ నేచర్‌ను సరళముగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

ఈ అనంతమైన స్టేజ్‌పై నేను ఆటగాడిని. ఈ ఆటగాని స్టేజ్ అనేది సదా హర్షితముఖులుగా ఉండే అనుభవాన్ని చేయిస్తుంది. ఎటువంటి విషయమైనా గాని, దేనినైతే ప్రపంచములోనివారు ఆపదగా భావిస్తారో, దానిని ఆటగానిగా అయ్యి ఆడేవారు మరియు సాక్షిగా అయ్యి ఆ ఆటను చూసేవారు ఆ ఆపదను ఆటగా భావిస్తూ సహనశీలతా శక్తితో మనోరంజనాన్ని అనుభవం చేస్తారు.

07-06-26 ప్రాతఃముర‌ళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-31-03-2010 మధువనం

"పూర్వజుడను మరియు పూజ్యుడను అన్న స్వమానములో ఉంటూ
మనసా ద్వారా సర్వుల పాలన చేయండి, పూర్తి వృక్షానికి సకాష్‌ను అందించండి"

- ఈ రోజు బాప్‌దాదా తమ నలువైపులా ఉన్న పూర్వజ మరియు పూజ్య ఆత్మలను చూస్తున్నారు. వేర్ల ద్వారానే పూర్తి వృక్షానికి పాలన లభిస్తుంది. కావున మీరు ఈ వృక్షము యొక్క కొమ్మలు-రెమ్మలు మరియు ఆకులకు పాలన అందించే, సకాష్ ఇచ్చే పూర్వజులు. పూర్వజులతోపాటు మీరు పూజ్యులు కూడా.
- ఏ విధంగా బాబా పిల్లలైన మీ అందరి పాలనను భిన్న-భిన్న శక్తులతో చేసారో అదే విధంగా మీ కర్తవ్యము - మొత్తము వృక్షం యొక్క కొమ్మలు-రెమ్మలు మరియు ఆకుల పాలన చెయ్యడము.
- ఒకే సమయంలో మూడు సేవలనూ కలిపి చేయండి - మనసు ద్వారా సకాష్‌ను ఇవ్వండి, వాచా ద్వారా జ్ఞానాన్ని ఇవ్వండి మరియు కర్మణా ద్వారా అనగా మీ సంబంధ-సంపర్కము ద్వారా, ముఖము ద్వారా ఎటువంటి సేవను చేయండి అంటే దాని ప్రభావం కూడా సేవలో ఉండాలి.
- సేవలో సంతోషము ఎప్పుడు వస్తుందంటే స్వయము, తోటివారు మరియు వాతావరణము అన్నింటిలో సంతుష్టత వైబ్రేషన్లు ఉండాలి. సేవలో సఫలత కోసం మూడు విషయాలు ఏమిటంటే - వినిపించడము జరిగింది. గుర్తున్నాయి కదా! మొదటి నంబరు - సేవ అనగా నిమిత్త భావము. రెండు - నిర్మాణ భావన. మూడు - నిర్మల వాణి. భావము, భావన మరియు స్వభావము.

వరదానము:- స్వస్థితి ద్వారా సర్వ పరిస్థితులను దాటే నిరాకారీ, అలంకారీ భవ

ఎవరైతే అలంకారిగా ఉంటారో, వారు ఎప్పుడూ దేహ-అహంకారులుగా అవ్వలేరు. నిరాకారిగా మరియు అలంకారిగా ఉండటము - ఇదే మన్మనాభవ, మధ్యాజీభవ. ఎప్పుడైతే ఇటువంటి స్వస్థితిలో సదా స్థితులై ఉంటారో, అప్పుడు సర్వ పరిస్థితులను సహజముగానే దాటివేయగలుగుతారు. దీని ద్వారా అనేక పాత స్వభావాలు సమాప్తమైపోతాయి. స్వయములో ఆత్మ భావాన్ని చూడటము ద్వారా భావ-స్వభావాల విషయాలు సమాప్తమైపోతాయి మరియు ఎదుర్కొనే సర్వశక్తులు స్వయములోకి వచ్చేస్తాయి.

స్లోగన్:- సంకల్పము అనే ఒక్క అడుగును మీరు వేసినట్లయితే
సహయోగమనే వంద అడుగులు తండ్రి వేస్తారు.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితముగా ఉండేందుకు తమ నేచర్‌ను సరళముగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

ఎవరైతే స్వయము యొక్క మరియు ఇతరుల యొక్క గతాన్ని చూడరో, క్షణములో ఫుల్ స్టాప్ పెడతారో, వారు సరళచిత్తులుగా ఉంటారు మరియు ఎవరైతే సరళచిత్తులుగా ఉంటారో, వారి నయనాల ద్వారా, ముఖము ద్వారా, నడవడిక ద్వారా మధురత మరియు హర్షితముఖత అనేవి ప్రత్యక్షరూపములో కనిపిస్తాయి. ఇటువంటి సరళచిత్త స్థితి కలవారు ఇతరులను కూడా సరళచిత్తులుగా తయారుచేస్తారు. సరళచిత్తము అనగా ఏ విషయమునైతే విన్నారో, చూసారో మరియు చేసారో, అది సారయుక్తముగా ఉండాలి మరియు సారాన్నే తీసుకోవాలి.